



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 8 మే 2025 పేజీలు 10


# అంబేద్కర్ ఒక చరిత్ర కాదు.....నేటి వాస్తవానికి ప్రతీక...



- దేశంలో దళిత,గిరిజన,బహుజనులు తలెత్తుకుని బ్రతుకేదే అంబేద్కర్ ధైర్యంతో
- రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- వికారాబాద్‌లో 12 అడుగుల అంబేద్కర్ క్యాంస విగ్రహం ఆవిష్కరణ






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే 07):దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజన, బహుజనులు తలేత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆ ధైర్యం పేరే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి కూడలిలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లతో కలిసి భారత రత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ క్యాంస విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....అంబేద్కర్ ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు.విద్యా, ఉద్యోగాలు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబెద్కర్ అన్నారు.వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నేపల్లి చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మన వికారాబాద్ కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

# నాట్కో ట్రస్ట్ సేవలు అభినందనీయం

- నందిగామ, కొత్తూర్ మండలాల్లో నాట్కో ఫార్మా ద్వారా రూ. 5కోట్లతో జడ్‌పిహెచ్ఎస్, అంగన్‌వాడీ, గ్రామపంచాయతి భవన నిర్మాణాలు
- ఎమ్మెల్యే వీర్లపల్లితో కలిసి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర ఐటిశాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు
- ప్రజా అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాట్కో ట్రస్ట్‌ను అభిందించిన మంత్రి శ్రీధర్‌బాబు



నందిగామ/కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 07):గ్రామీణ ప్రజానీకం అవసరాలను గుర్తించి కోట్ల రూపాయల నిధులతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాట్కో ట్రస్ట్ సేవలు అభినంధణీయమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలకు తోడు నాట్కో ట్రస్ట్ మాధిరిగా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు కంపెనీలు సేవా కార్యక్రమాలకు ముందుకు రావాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

# పథకాలు ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపుతాయి

- బి ఎం సి లో 127మంది అర్హులైన లబ్ధిదారులకు అందజేత
- కల్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సబిత




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 07):
సామాజిక న్యాయం సాధనలో భాగంగా ప్రతి అర్హులైన కుటుంబానికి పథకాలు ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపుతాయని మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మిగతా 2లో

## సబితా ఇంద్రారెడ్డిపై న్యాయస్థానం తీర్పు హర్షణీయం

### బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు సామెల్ రాజ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (మే 07 ):మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సామెల్ రాజ్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటనలో తెలుపుతూ.... న్యాయస్థానం మీద ఉన్న నమ్మకంతో ఎంతోమంది అబండాలు మోపిన న్యాయస్థానం తీర్పుతో ప్రతిపక్షాలకు చెంప చెల్లుమనిపించిందని అన్నారు. ఎలక్షన్లో వచ్చినప్పుడల్లా సబితా రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని ప్రచారం చేసిన వారందరికీ న్యాయస్థాన తీర్పు కనువిప్పు కలిగిందని తెలిపారు. ప్రజల మనిషి ప్రజలతో మమేకమై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఓర్వలేని ప్రతిపక్షాలు న్యాయస్థానం తీర్పుతో మాట రాకుండా ఉండిపోయారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

## జూనియర్ కళాశాల భూ సమస్యను పరిష్కరించాలని ఎంపీ మల్లు రవికి వినతి




ఆవ ంనగల్లుమేజర్ న్యూస్ (మే07): నాలంగ్ం మండలాలకు ప్రధాన కూడలి అయిన ఆవ ంనగల్లు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భూ సమస్యను వెంటనే పరిష్కరించి, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అసంపూర్తిగా మిగిలిపోయిన కళాశాల భవనం పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవిని ఆమనగల్లు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. నగరంలోని ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి. కళాశాల భూ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. గత 25 సంవత్సరాలుగా వివాదంలో ఉన్నజూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతుందని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే భూ వివాద సమస్యను పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాలిటెక్నిక్ తరగతులను ప్రారంభించాలని ఎంపీని కేశవులు కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి భూ వివాద సమస్యను అతి త్వరగా పరిష్కరించి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చినట్లు కేశవులు తెలిపారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 07):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన శత్రుధన్ సహాని బాలాపూర్ మండల్, మామిడిపల్లి గ్రామంలో మూకాంబిక కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లో రోడ్డు పనులు చేస్తున్నాడు. అతని స్నేహితుడు అర్జున్ సహాని (30) ఒక నెల క్రితం బీహార్ రాష్ట్రం నుండి హైదరాబాద్ కు జీవనోపాధి కోసం మూకాంబిక కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లో రోడ్డు పని చేయడానికి వచ్చాడు. గత నెల 28న రాత్రి 9 గంటలకు వారు ఇద్దరూ భోజనం చేసి నిద్రపోయారు. అనంతరం మరుసటి రోజు 29న ఉదయం 6 గంటలకు శత్రుధన్ సహాని మేల్కొని చూడగా తన గ్రామస్తుడు అర్జున్ సహాని గదిలో కల్పించలేదు. దీంతో అతని గ్రామస్తుడి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పథకాలు ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపుతాయి






**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా భవనంలో ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ కమిషనర్ ఎమ్మార్వో మండల సిబ్బంది కలిసి 127 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బుధవారం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ప్రతి అర్హులైన కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పేద కుటుంబాల కుమార్తెల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకం ఎంతో మంది జీవితాల్లో వెలుగు దింపుతుందని, ఇప్పుడు రేవంత్ సర్కారు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చడం లేదని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరే వరకు ప్రజల పక్షాన భారత రాష్ట్ర సమితి పార్టీ పోరాడుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తాసిల్దార్ ఇందిరాదేవి, డిప్యూటీ తాసిల్దార్ మహిపాల్ రెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ పి. సరస్వతి, భాగ్యనగర్ రైతు సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, ప్రజాప్రతినిధులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాజు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాళ్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాట్కో ట్రస్ట్ సేవలు అభినందనీయం



**మొదటిపేజీ తరువాయి...** నందిగామ, కొత్తూరు మండలాల్లో నాట్కో ఫార్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 కోట్ల రూపాయలతో నిర్మించిన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల భవనానికి, అంగన్ వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయితీ భవనానికి బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి రాష్ట్ర ఐ.టి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా హాజరై ఆయా భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాట్కో ట్రస్ట్, సి.యస్.ఆర్. నిధులు 5 కోట్ల రూపాయలతో నందిగామ మండలంలో హై స్కూల్ భవనాన్ని, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయితీ భవనాన్ని చేపట్టడాన్ని నాట్కో ట్రస్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభినందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతిని కాంక్షించి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలు నిర్వహించామని మంత్రి వెల్లడించారు. వేసవి సెలవులు కావడంతో పిల్లలు కూడ లేరని, సెలవులు ముగిసిన తరువాత పిల్లలు తిరిగి వచ్చి కొత్త భవనంలో కొత్త విద్యా సంవత్సరాన్ని మొదలు పెట్టేలా నూతన భవనాలు సిద్ధం కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి పాఠశాలను అభివృద్ధి చేస్తూ, అవసరమైన ఉపాధ్యాయులను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులందరికి ప్రామాణికతతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం ద్వారా కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, నాట్కో ఫార్మా ట్రస్టు డైరెక్టర్ ప్రసాద్, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఒక చరిత్ర కాదు.....నేటి వాస్తవానికి ప్రతీక...

**మొదటిపేజీ తరువాయి...** విద్యా, ఉద్యోగాలు, రాజకీయ, సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ, ప్రజాప్రతినిధులు అవుతున్నామంటే అంటే దానికి కారణం అంబేద్కర్ అని పేర్కొన్నారు. తాను పడిన కష్టాలు, తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చారని స్పీకర్ తెలిపారు.

అంబేద్కర్ సన్మార్గాన్ని చూపించారని, అట్టి దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాలని స్పీకర్ సూచించారు.పూరి గుడిసెలో, దళిత వాడలలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నరంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అన్నారు.నేను శాసనసభ స్పీకర్ అయింది అంటే అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల బిక్షనే అన్నారు.అసమానతలు, అస్పృశ్యత సంకెళ్ళను చేదించి భారతదేశమే కాదు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని స్పీకర్ కొనియాడారు.అంబెడ్కర్ ఎవరెస్టు శిఖరం లాంటి మేరు నగధీరుడని,అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడని స్పీకర్ అన్నారు. అంబెడ్కర్ వ్యక్తి గా కాదు ఒక శక్తిగా మనందరి శరీరాలలో ప్రవహిస్తున్నారని ఆయన అన్నారు.భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ పేరు ఉంటుందని, ఈరోజు ఢిల్లీ నుండి గల్లీ వరకు పార్లమెంట్ నుండి గ్రామ పంచాయతీల వరకు ప్రజాస్వామ్య పద్దతిలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగమేనని ఆయన అన్నారు.అంబెద్కర్ గారు ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదని వారు ఈ దేశ ప్రజల ఆస్థి అని స్పీకర్ తెలిపారు.తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండదని,అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అన్నారు.దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఎస్సీ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 వేల 232 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు.దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మోటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో, బాబా సాహెబ్ అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లతో మనం ఎలా లబ్ధి పొందుతున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారు.అంబేద్కర్ గారు ఈ దేశ దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఒక కాగడా లాగా వెలుగును పంచుతున్నారని, ఆ వెలుగులో మనం విజయం అనే గమ్యాన్ని అందుకోవాలని అప్పుడే అంబేద్కర్ నిజమైన నివాళులర్పించిన వారమవుతామని స్పీకర్ పేర్కొన్నారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని రంగాల్లో ప్రావిణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మహనీయుల విగ్రహాలను స్థాపించుకుంటున్నామంటే వారి యొక్క త్యాగం, సేవలను ముందు తరాలు తెలుసుకునేందుకు అని ఆయన అన్నారు. మహనీయుల కన్న కళలను నిజం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ... సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు తన జీవితకాలం పోరాడిన మహా వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ వారసులుగా తమ జీవిత శైలిని మార్చుకుంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు బాగుండాలనే వారి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఏపూరి సోమన్న బృందం ఆలపించిన సామాజిక స్పృహ, ఓటు హక్కు, అక్షరమే ఆయుధంగా మలుచుకొని ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలి అనే పాటలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, ఆర్థిక కమిటీ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ మెంబర్ జాఫర్, దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి చేద్దాం: ఈటల

## ◆మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడిగా నరేందర్ గౌడ్...

**షామిర్‌పేట,మేజర్ న్యూస్ (మే, 7):**

మూడుచింతలపల్లి మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా కేశవరం గ్రామానికి చెందిన తప్పెట్ల నరేందర్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి అభినందనలు అందుకున్నారు. జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్,మేడ్చల్ బీజేపీ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన రెడ్డి, మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ%ొ% "గ్రామస్థాయిలో నాయకత్వం బలపడితేనే పార్టీ బలోపేతం సాధ్యం. నరేందర్ గౌడ్ లాంటి యువ నేతలు ముందుకు రావడం శుభ పరిణామం. బీజేపీని గ్రామీణ ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలి" అన్నారు. అంతకుముందు నారాయణపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ హన్మంతు,తదితరులు బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నరేందర్ గౌడ్ మాట్లాడుతూ%ొ% "పార్టీ నాయకులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. మండలంలోని ప్రతి గ్రామంలో బీజేపీను బలోపేతం చేయడమే నా ప్రథమ కర్తవ్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు హైమా రెడ్డి, మాజీ అధ్యక్షుడు నందాల శ్రీనివాస్, మండల కార్యదర్శి మల్లెపల్లి నాగరాజు, విజయలక్ష్మి, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నూతన మండల అధ్యక్షుడిని అభినందిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

## సారాతయారు చేసినా, విక్రయించినా చట్టరీత్యా చర్యలు....

### ◆ఎక్సైజ్ ఎస్సై నిజాముద్దీన్



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 07):**

సారాతయారు చేసినా, విక్రయించినా చట్టరీత్యా చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్ఐ నిజాముద్దీన్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం మారెపల్లితండా,కందనెల్లీతండాలకు చెందిన ముగ్గురు వ్యక్తులను బుధవారం తహశీల్దారు వెంకటేష్ ప్రసాద్ సమక్షంలో బైండోవర్ చేశారు. మారెపల్లితండాకు చెందిన చందూబాయి, కందనెల్లితండాకు చెందిన అరుణ్ ను నాటుసారా విక్రయాలు చేపట్టరాదని, సారా విక్రయించరాదని పేర్కొంటూ తహశీల్దారు ముందు బైండోవర్ చేశారు. కందనెల్లితండాకు చెందిన మరోవ్యక్తి గోబ్రానాయకన్ను ఇతరజిల్లా, ఇతర రాష్ట్రాలనుండి మద్యం తీసుకువచ్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఆయనను కూడా బైండోవర్ చేశారు. ఎవరైనా బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వారికి సుమారు రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష, సుమారు రూ 2లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని చెప్పారు.

## తెలంగాణ చట్టం ప్రకారం తప్పనిసరి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.....

### ◆మోమిన్ పేట్ సీఐ.జి వెంకట్



**మోమిన్ పెట్ ,మేజర్ న్యూస్( మే 07):**

తెలంగాణ చట్టం ప్రకారం ప్రతి ఫంక్షనల్ పెట్రోల్ పంపు యజమానులు రోడ్ సైడ్ కున్న ఫర్టిలైజర్ షాప్స్ దుకాణా దారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మోమిన్ పేట సిఐ జి.వెంకట్ తెలిపారు. మంగళవారం మోమిన్ పేట సిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నేటి సమాజంలో నేర ప్రవృత్తిని నివారించేందుకుగాను ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరం చేసిన వ్యక్తులను తరితగతిన గుర్తించవచ్చని తెలిపారు. తప్పనిసరిగా మండల పరిధిలోని రోడ్ సైడ్స్ ఉన్న ఫర్టిలైజర్ షాప్స్ ఫంక్షన్ హాల్స్ పెట్రోల్ పంపులు వివిధ రకాల దుకాణా దారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని అందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు. అందుకు సీసీ కెమెరాలు ఏకైక మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్, మండల పరిధిలోని ఫంక్షనల్ , పెట్రోల్ పంపు, ఫర్టిలైజర్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ◆మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కొనుగోలు కేంద్రాని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 07)**

రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500 రూపాయలు బోనస్ ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్, ఏపిఎం శోభ, మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ రావు, స్థానిక నాయకులు, బాలకృష్ణయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 7):**

కొడంగల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు 108 కలశాలతో పట్టణంలోని పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివుడికి రుద్రాభిషేకం, కుంకుమ అర్చన, అష్టత్తర శత నామవళి తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివ కుమార్ గుప్త, నందారం ప్రశాంత్, కొత్త ఎల్లయ్య, ఈశ్వరయ్య, నారాయణ, రామ నంద్, ప్రవీణ్, మురళీ మోహన్, చందు, వినోద్ కుమార్, మమత, అనిత, హైమావతి, శ్రీదేవి, గాయత్రీ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో భద్రతపరమైన అవగాహన పెంపోందించడానికి మాక్ డ్రిల్ దోహదం

### - ప్రిన్సిపాల్ డాక్టర్ టి.చి.శివారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మే 07):**




మాక్ డ్రిల్ లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ఎన్సిసి వాలంటీర్లు తదితరులు

విద్యార్థులలో భద్రతాపరమైన చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.చి. శివారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవరణలో ఓపరేషన్ అభ్యాస్, మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్, ఎన్సిసి క్యాడెట్లు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడుతూ ఈ మాక్ డ్రిల్‌లో అగ్నిప్రమాదం, భవనం ఖాళీ చేయడం, తక్షణ సహయాం వంటి అంశాలను ఎన్ఎన్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు సంయుక్తంగా కళ్ళకు కట్టినట్లు చూపించడం అభినందనీయమని అన్నారు. అత్యవసర సమయాలలో శీఘ్ర చర్యలు ఎలా తీసుకోవాలో ఈ డ్రిల్ ద్వారా అవగాహణ కల్పించారని తెలిపారు. శ్రీనిధి ఎన్ఎస్ఎస్ యూనిట్ సామాజిక కార్యక్రమాలలో ఎప్పటికప్పుడు ముందంటూ విద్యార్థులలో సామాజిక బాధ్యతను కలిగించేవిధంగా కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఏఎన్ఓ లెఫ్టినెంట్ ప్రవీణ్ అతోట, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతి జీవన్, ఎన్ఎస్ఎస్, ఎన్సైసి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాలు విద్యార్థులకు దోహదం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 7):**

వేసవి శిబిరాలు విద్యార్థులకు ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతి కుమార్ అన్నారు. కొడంగల్ మండలంలోని హుసేన్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో విద్యార్థులకు చదవడం, రాయడం, ఇంగ్లీషు, గణితంపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వాటితో పాటు ఆటలు, పాటలు, కథలు చెప్పడం లాంటి కార్యక్రమాలు నిర్వస్తు న్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ప్రత్యేక శిబిరం తరగతులు ఉంటాయన్నారు. వకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ˇహాచించారు.



# మాడ్గుల మండలానికి 700 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- మాడ్గులలో అధికారులతో కలిసి ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు
- మోడల్‌హౌజ్‌తో పాటు మండలానికి మంజూరైన ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలని డిఇఇ సురేష్‌ను కోరిన బికెఆర్





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 07): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లి ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలన్నింటిని తూచా తప్పక అమలుచేస్తున్నదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాడ్గుల మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 700 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ఇందిరమ్మ మోడల్ హౌజ్ నిర్మాణ పనులను బుధవారం తహసీల్దార్ వినయ్‌సాగర్, ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మోడల్‌హౌజ్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తిచేయించాలని హౌజింగ్ డిఇఇ సురేష్‌ను ఆయన ఫోన్‌ద్వారా కోరారు. ఈసందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని , సొంత ఇంటిస్థలం కలిగిన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేసి ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పథకం లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇంటి నిర్మాణం పూర్తిచేసి బిల్లులు పొందాలని, ఇప్పటికే ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులను గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొజ్జ శ్రీధర్‌రెడ్డి, చందునాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవికన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 7) ః వాసవికన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా బుధవారం చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశంగుప్తా, వాసవికన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కుంచం శివకుమార్‌గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు మందుముల సరితల ఆధ్వర్యంలో ఆర్యవైశ్యకుల దేవత వాసవికన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. గణపతి హోమం, అమ్మవారికి పాలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రాంగణం భజనలు, కీర్తనలతో ఆలయం మార్మోగింది. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మలిపెద్ది వెంకటేశంగుప్తా, వాసవికన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కుంచం శివకుమార్ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు మందుముల సరితలు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. ఈకార్రయకమంలో ఉడుత రఘు, మందుమూల ప్రభు, మందుమూల శ్రీను, క్రిష్ట సామ్రాట్, వీరేందర్, రెడ్డిశెట్టి మధు, రెడ్డిశెట్టి శ్రీను, కుంచం శ్రీను, కుంచం నవీన్, కుంచం సతీష్, గడ్డం నాగరాజు, దయానంద్, చిత్తనూరి రాజు, రెడ్డిశెట్టి నర్సింలు, భద్రసేన, ఇంద్రసేన, కుంచం వేణు, రెడ్డిశెట్టి శంకరయ్య, రెడ్డిశెట్టి ప్రభు, విజయ మెడికల్ ఆనంద్, విజయ్, ఆర్యవైశ్య సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.



# వాసవి కన్యకా పరమేశ్వరి మాత నూతన ఆలయంలో జయంతి మహోత్సవం

## ★వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 07):మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాతకు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... భక్తులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సమాజం ఔదార్యానికి సమాజ సేవలో విశేషంగా నిలిచిన వాసవి మాత జీవితం అందరికీ ప్రేరణ కావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం చైర్మన్ వేరేటిపల్లి శ్రీనివాస గుప్తా, అధ్యక్షులు పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహన్, మదారి రమేష్, సిద్దాల భారత్, సునీత బాలరాజు, విజయలక్ష్మి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఇరువెంటీ సురేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వాసవి మాత జయంతి ఉత్సవాలు...




మణికొండ మేజర్ న్యూస్ (మే 07)ః మణికొండ మున్సిపల్‌లోని భాగ్యలక్ష్మి కాలనీలో వాసవి మాత జయంతి ఉత్సవాలను అవోపా అసోసియేషన్ పుప్పాలగూడ అధ్యక్షులు ధరం వేణుమాధవ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణికొండలో ఉన్నటువంటి వాసవి మహిళలందరూ గత తొమ్మిది రోజుల నుండి పారాయణం పాటిస్తూ, ఒక్కొక్కరి ఇంట్లో ఒక్కో అవతారం పూజలు చేసి అమ్మవారికి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలు భారత సైనికులకు మద్దతు..



మణికొండ మేజర్ న్యూస్ (మే 07)ః భారత సాయుధ దళాల పట్ల మద్దతును తెలియజేస్తూ మణికొండ మైనారిటి ఫెడరేషన్ ఆద్వర్యంలో షేక్ ఆరిఫ్ మహమ్మద్ నేతృత్వంలో మస్జిద్–ఇ–హలీమ్ నెక్నాంపేర్ వద్ద శాంతియుత ఏకతా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేశ ఐక్యత, మత సామరస్యంపై దృష్టిసారించి, భారత సైనికులకు మద్దతుగా తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఖర్జీద్, అల్లాబక్ష్, సలాంసాబ్, హమీద్, అదిల్ భాయ్, అజీముద్దిన్ బైగ్, ఫర్హత్‌బైగ్, యూనుస్ భాయ్, షేక్ అల్లాబక్ష్, అజీబ్‌సాబ్, జియాసాబ్, ప్రసాద్, లక్ష్మి ప్రసాద్, డంసాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రేట్ అందుకున్న కొర్వి బాలకృష్ణ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 07): కందుకూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ ఆంగ్ల శాస్త్రంలో డాక్టర్ రేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగానికి చెందిన డాక్టర్ కొండా నాగేశ్వరరావు పర్యవేక్షణక్షలో "ఎన్హైన్సింగ్ సాఫ్ట్ స్కిల్ త్రూ లిటరేచర్ అమాంగ్ స్టూడెంట్స్ అఫ్ ప్రొపెషనల్ కోర్సెస్ ఇన్ తెలంగాణ ఏస్టడీ" అనే అంశపై పరిశోధన గావించారు.సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన బాలకృష్ణ అంచె లంచెలుగా ఎదిగి ఉస్మానియా యూనవర్సిటీ నుండి ఓయు జాక్ నాయకుడుగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రొపెసర్ కోదండరామ్ నేతృత్వంలో ఓయు విద్యార్థినాయకుడుగా చురుకుగా పాల్గొన్నారు. ప్రస్తుతం తెలంగాణ గురుకుల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా బాధ్యలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ...ఇట్టి పరిశోధనలో విద్యార్థులల్లో కమ్యూనికేషన్ లీడర్స్ టీంవర్క్ ఎమోషన్ అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలు సాహిత్యం ద్వారా ఎలా అభివృద్ధి అవుతాయో వివరించారు.తన విజయానికి తోడ్పడిన తన పరిశోధన మార్గదర్శకుడు కొండా నాగేశ్వరరావు, ప్రొపెసర్ విజయ, ప్రొపెసర్ కులకర్ణి, మురళీకృష్ణ,వైఎల్ శ్రీనివాస్, అసోసియేట్ ప్రొపెసర్లు క్రిష్టోఫర్, జె.మాధవి, మోలిసా హెలెన్‌లకు కృతజ్ఞలు తెలిపారు.

# భారత్‌తో పెట్టుకుంటే ఇలాంటి పరిణామాలు తప్పవు

- మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి
- సింధూర్ ఆపరేషన్‌కు మద్దతుగా టపాకాయలు కాల్చి జవాన్లకు మద్దతుగా నినాదాలు



సింధూర్ ఆపరేహన్ కు మద్దతుగా నినాదాలు చేస్తున్న నాయకులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మే 07) :** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతికారంగా పాక్ ఆక్రమిత కాశ్మీరీలో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించి ఉగ్రవాదులను అధిక సంఖ్యలో మట్టుబెట్టడం హర్షించదగిన విషయమని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సంస్కృతి టౌన్ షిప్ రోడ్డులో సింధూర్ ఉగ్రవాద శిబిరాలపై ఆర్మీ జవాన్లు జరిపిన దాడికి మద్దతుగా టపాకాయలు కాలుస్తూ జవాన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాకిస్తానుకు గుణపాఠం అవుతుందని, భారత్‌ను టచ్ చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయి అనడానికి నిదర్శణం ఈ సింధూర్ ఆపరేషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, జంగయ్య యాదవ్, జవాజీ అశోక్, అంజద్ ఖాన్, నల్లవెల్లి మురళీ, రఘురామ్ రెడ్డి, బాలగోని శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, కొమ్ముల ప్రశాంత్, చాంద్, ఇస్లావత్ రవి నాయక్, రాము నాయక్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బలగాలు పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడుల పట్ల సంబరాలు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 07)**



పాకిస్తాన్ జెండాలను దగ్ధం చేస్తున్న దృశ్యం

పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశ పౌరుల పైన పహాల్గంలో జరిగిన దాడికి ప్రతిదాడిగా భారత సైనికులు పాకిస్తాన్ ఉగ్రస్తావరాలనే లక్ష్యంగా ఎంచుకొని మెరుపు దాడి చేయడం పట్ల కుల్కచర్ల మండల కేంద్రంలోని హిందూ సంఘాల ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాలతో భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారతదేశంపై ఉగ్రవాదులు ఆలోచించాలన్న భయపడే విధంగా వారి స్థావరాలపై క్షిపణి ప్రయోగం నిర్వహించి హతమార్చడం యావత్ భారతదేశ ప్రజలు సంతోషిస్తున్నారని అన్నారు. అనంతరం టపాకులు పేలుస్తూ పాకిస్తాన్ జెండాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్, శ్రీశైలం, హనుమంత్, ప్రవీణ్ , మహేష్, తదితరులు పాల్గొన్నారు.



త్రివర్ణ పథకాలతో సంబరాలు చేసుకుంటున్న హిందూ సంఘాల నాయకులు

# ఎలివేటెడ్ కారిడార్ కోసం భూసేకరణ ప్రక్రియ ప్రారంభం

- తూముకుంటలో గ్రామసభ నిర్వహణకు అధికారులు సిద్ధం
- హకీంపేట, తూముకుంట గ్రామస్తులకు పిలుపు

**షామీర్ పేట,మేజర్ న్యూస్(మే,07):** ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం వేగంగా కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్టు కోసం అవసరమైన భూసేకరణ, పునరావాసం, పునరుపాధి చర్యల క్రమంలో గ్రామస్థాయిలో ప్రజలతో సంప్రదింపులు ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శామీర్‌పేట్ మండలానికి చెందిన హకీంపేట (దేవరయంజాల్), తూముకుంట గ్రామాల ప్రజలకు భూసేకరణ వివరాలను తెలియజేయడానికి మే 9వ తేదీ ఉదయం 10.30 గంటలకు తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామసభ సందర్భంగా ఎలివేటెడ్ కారిడార్ కోసం అవసరమైన భూముల వివరాలు, అందుకనుగుణంగా ప్రజలకు కలిగే పరిహారాలు, పునరావాస అంశాలు వగైరా సమాచారాన్ని అధికారులు ప్రజలకు వివరించనున్నారు. భూసేకరణపై ఎవరికైనా అభ్యంతరాలు, సందేహాలు లేదా సూచనలు ఉన్నచో, ఆయా కుటుంబాలు స్వయంగా గ్రామసభకు హాజరై అధికారుల దృష్టికి తీసుకురావచ్చని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ (ఎఫ్ఏసీ) ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం...



స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

**శామీర్ పేట,మేజర్ న్యూస్(మే,07)** మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామ పరిధిలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, తాహసిల్దార్ వెంకట నరసింహారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు జి మల్లేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి గోనే హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు బత్తుల కిషోర్ యాదవ్, జాం రవి,దోసకాయల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు వంగా పెంటా రెడ్డి,గోనే మహేందర్ రెడ్డి,నేమూరి విష్ణు గౌడ్, తప్పెట్ల బలరాం గౌడ్, భూమేష్ గౌడ్, గడ్డం రమేష్,వంగా లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చడానికి యువకులు తరలిరావాలి.....

## పెద్దేముల్ తహశీల్దారు వెంకటేష్ ప్రసాద్

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 07):** పెద్దేముల్ మండలం గాజీపూర్ నుండి పెద్దేముల్ గ్రామం వరకు బీటీరోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చివేయడానికి యువకులు, స్వచ్ఛంధసంస్థలు ముందుకు రావాలని తహశీల్దారు వెంకటేష్ ప్రసాద్ పిలపునిచ్చారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని, ప్రజలు ఎవరు ప్రమాదాల బారిన పడకుండా రోడ్లపై పడ్డ గుంతలను స్వచ్ఛందంగా పూడ్చడానికి అందరు ముందుకు రావాలని చెప్పారు. గురువారం రోజు ఉదయం 11గంటల నుండి మరమ్మతులు ప్రారంభిద్దామని అన్నారు. యువకులు అధికసంఖ్యలో వచ్చి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 7):** కొడంగల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళలు ఆలయంలో శివుడికి రుద్రాభిషేకం, కుంకుమ అర్చన, అష్టత్తర శత నామవళి తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివ కుమార్ గుప్త, నందారం ప్రశాంత్, కొత్త ఎల్లయ్య, ఈశ్వరయ్య, నారాయణ, రామ నంద్, ప్రవీణ్, మురళీ మోహన్, చందు, వినోద్ కుమార్, మమత, అనిత, హైమావతి, శ్రీదేవి, గాయత్రీ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు పొందాలి

★మాడ్గుల రైతువేదికలో ఎరువుల వాడకం, పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రవీణ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 07): వానాకాలం పంటల సాగు సమయం ఆసన్నమవుతున్నందున రైతులంతా ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రవీణ్‌లు సూచించారు.పంటల సాగులో ఎరువుల వాడకాన్ని తగ్గించి పంటల మార్పిడితో నీటిని ఆదా చేసుకోవడం ద్వారా దిగుబడులు పెంచుకొని లబ్ధిపొందాలని వారు కోరారు. మాడ్గుల మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సాగులో పాటించాల్సిన మెలకువలు, సేంద్రియ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలు, విత్తనాల ఎంపిక, ఎరువులు, పురుగుమందుల వాడకం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ మురళి, డాక్టర్ ప్రవీణ్‌లు హాజరై ఆయా అంశాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగుమందులు ఆధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు సాగుచేసిన పంటకాలం పూర్తయ్యే వరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసిన రసీదులను వద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్‌నాయక్, జ్యోత్స్న, దుర్గా ప్రసన్న, ప్రియాంక, భార్గవి, నవ్య, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు జి.సురేష్, ఎస్.నిఖిత, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సం వీధాన్ కార్యక్రమంలో కమిటీ సభ్యులు



జిల్లేడు- చౌదరి గూడెం:( మే:8): రేపు కాసుల బాద్. ఎది ర. రావిర్య ల లో గురువారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామాల లో సమావేశాలు నిర్వహించారు.%ఎ% మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో గ్రామాల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు యూత్ అధ్యక్షుడు కుమార్. ఎల్లేస్వర్. మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్. వేణు గోపాల్. రాజు నాయక్. ఉప సర్పంచ్ ధీమా రాజేష్. వెంకటేష్. ఆలీ. సురేందర్. రామకృష్ణ. భిమ్రాజు. నిలయ్యా తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో బిజెపి సంబరాలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 07) : దయాది శత్రుదేశంపై భారతదేశం జరిపిన ఆపరేషన్ సింధూరం విజయవంతం పట్ల ఆమనగల్లు మండలంమున్సిపాలిటీ బీజేవైఎం యువమోర్చా, బిజెపి ఆమనగల్లు మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కేకే ముదిరాజ్, మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండే హరి ప్రసాద్ హాజరై మాట్లాడుతూ మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతం కి ఆపరేషన్ సింధూర్ తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదం నశించాలి పాకిస్తాన్ ముర్దాబాద్ హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తాలుక కోకన్వీనర్ గోరేటి నరసింహ, బిజెపి జిల్లా నాయకులు ముక్తాల వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు ఎర్రవోలు రాజు,కౌన్సిలర్స్ చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, దొడ్డు కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, హిందూ ధర్మ రక్షకుడు ఎర్రవోలు మహేష్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 07):ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకే పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి పేర్కొన్నారు. భారత్, పాకిస్తాన్ యుద్ధ పరిణామాల కారణంగా రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు ఆదేశాల మేరకు డిసిపి సునీత రెడ్డి, అదనపు డీసీపీ సత్యనారాయణ, మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ నుండి నాది హోటల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీపీ మాట్లాడుతూ. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తప్పు చేయాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. వాట్సాప్ లో తప్పుడు మెసేజ్ లు పోస్ట్ చేయొద్దని, ఎవరైనా చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రహరీ షరీఫ్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

-బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 7) ః ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి కుమారుడు, బీజేపీ యువనాయులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి రూ.5లక్షల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హిందుధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి గ్రామంలో ఆలయాలు నిర్మించుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికచింతన అలవార్చుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన డా.మల్గారి వైభవ్‌రెడ్డి కుటుంబానికి మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నస్వామిని వేడుకున్నారు. అనంతరం విరాళం అందజేసిన దాతను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు టేకులపల్లి శ్రీనివాస్, గుండాల రాములు, గుత్తి మల్లేష్, కుమార్, గణేష్, టేకులపల్లి మల్లేష్, నాయకులు కుంచం శ్రీనివాస్, బురాన్ విఠలయ్య ,ఇంద్రాసేనారెడ్డి, మచ్చేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మీ సేవలు మరువలేనివి

ఏడిఏ రాజారత్నంకు ఘన సన్మానం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 07): విధి నిర్వహణలో మీరు అందించిన సహకారం, ప్రజలకు మీరు చేసిన సేవలు మరువలేనివని షాద్‌నగర్ వ్యవసాయ శాఖ ఏడిఏ రాజారత్నంను కేశంపేట మండల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు కొనియాడారు. బుదవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి ఆద్వర్యంలో పదోన్నతి పొంది బదిలీపై వెలుతున్న ఏడిఏ రాజారత్నంను ఘనంగా సన్మానించారు. 2009 నుండి నేటి వరకు షాద్‌నగర్ ప్రజలకు, రైతులకు వ్యవసాయ శాఖ అధికారిగా రాజారత్నం చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసే క్రమంలో ఖచ్చితమైన ఫలితాలను రాబట్టడంలో ఎంతో ఓపికగా కింది స్థాయి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తూ ముందుకు సాగారని అన్నారు. పలుమార్లు స్థానిక సంస్థల గడువు ముగియడంతో ప్రత్యేకాధికారిగా ఉన్న సమయంలో అందరినీ కలుపుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో తమదైన ముద్ర వేశారన్నారు. తాము చదువుకున్న చదువుకి సమాజానికి తమ వంతుగా సేవ చేయాలనే దృక్పదంతో ఏడిఏ రాజారత్నం షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రజానికానికి నిస్వార్ధంగా పనిచేశారన్నారు. షాద్‌నగర్ నుండి పదోన్నతి పొంది నారాయణపేట జిల్లా ( ఆత్మ) డిప్యూటీ డైరక్టర్ గా బదిలీపై వెలుతున్న ఆయనకు మండల అధికారులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఏ రాజారత్నం మాట్లాడుతూ ఉద్యోగస్థులుగా సమాజసేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. చేసే పనిపై ఆసక్తి, శ్రద్ద ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించిన వారవుతారని, ఎక్కడ ఉద్యోగం చేసినా వారు అక్కడ చేసిన పనులే చరిత్రలో మిగిలిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కిష్టయ్య, తహశీల్దార్ ఆజంఅలీ, మండల వైద్యాధికారి నిఖిత, ఏపివో అజీజ్, పంచాయితీ కార్యదర్శులు, ఏఈవోలు, పిఏసిఏస్ జగదీశ్వర్, మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, జగదీశ్వర్, మాజీ ఎంపిటిసి సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయాలి

▶▶ రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం సరికాదు

▶▶ బీఆర్ఎస్ ఆరుట్ల గ్రామశాఖ అద్యక్షుడు పున్నం రాము



మంచాల, మేజర్ న్యూస్ (మే 07) : రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎలాంటి షరతులు విధించకుండా వెంటనే రుణాలు మంజూరు చేయాలని బీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు పున్నం రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్‌తో ముడిపెట్టడం సరికాదన్నారు. వందల కోట్ల రూపాయలు ఎగోడుతున్న పారిశ్రామికవేత్తలకు , కాంట్రాక్టర్లకు బ్యాంకులు ఎలాంటి పూచికత్తులేకుండా రుణాలు ఇస్తున్నప్పుడు బడుగు బలహీన వర్గాల వారికి రుణాలు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం కొర్రీలు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలను మంజూరు చేయాలని కోరారు. లేని యెడల దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెనోటీస్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 07): కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపడుతన్న సార్వత్రిక సమ్మెనోటీసును అంగన్‌వాడీ టీచర్లు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డికి అందించారు. బుధవారం సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సమ్మెనోటీసును అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ నెల 20 వ తేదిన అన్ని రంగాల కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభావతి, శ్రీనివాస్,గీత,బాలమణి, ప్రేమలత, సంధ్య, అండాలు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక: ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి





**కీసర, మేజర్ న్యూస్ (మే, 7):**
భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో రెవెన్యూ సదస్సులు సజావుగా కొనసాగుతున్నాయి. బుధవారం కీసర మండలంలోని కీసర, అంకిరెడ్డిపల్లి, చీర్యాల రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి పాల్గొని రైతులతో భూసంబంధిత అంశాలపై ప్రత్యక్షంగా చర్చించారు. చట్ట లక్ష్యాలను వివరించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు స్వీకరించిన దరఖాస్తులను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసి, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది రైతులకు సహకరించాలని ఆదేశించారు.

***బుధవారం 350 దరఖాస్తులు:***
కీసర, అంకిరెడ్డిపల్లి రెవెన్యూ పరిధిలో 243, చీర్యాల రెవెన్యూ పరిధిలో 107 దరఖాస్తులు స్వీకరించామని అధికారులు తెలిపారు. మొత్తం 350 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్డీవో, సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

***నేడు మరో రెండు గ్రామాల్లో సదస్సులు:***
గురువారం కీసర దాయర, హరిదాసుపల్లి రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని తమ భూసంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. "సదస్సులే సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులలో ఎంఆర్ఓ అశోక్ కుమార్, రెవెన్యూశాఖ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి పై న్యాయస్థానం తీర్పు హర్షనీయం.....

**మహేశ్వరం, మేజర్ న్యూస్ (మే 07 ):**



మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించడం హర్శించదగ్గ విషయమని తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సామెల్ రాజ్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటనలో తెలుపుతూ.... న్యాయ స్థానం మీద ఉన్న నమ్మకంతో ఎంతోమంది అబండాలు మోపిన న్యాయస్థానం తీర్పుతో ప్రతిపక్షాలకు చెంప చెల్లుమ నిపించిందని అన్నారు. ఎలక్షన్లో వచ్చినప్పుడల్లా సబితా రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని ప్రచారం చేసిన వారందరికీ న్యాయస్థాన తీర్పు కనువిప్పు కలిగిందని తెలిపారు. ప్రజల మనిషి ప్రజలతో మమేకమై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఓర్వలేని ప్రతిపక్షాలు న్యాయస్థానం తీర్పుతో మాట రాకుండా ఉండిపోయారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు.

## ఇంటర్ పరీక్ష ఫీజు తేది పెంపు..



### జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మే 07):**
ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 8వ తేదీ వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుము తో పరీక్ష ఫీజు ను సంబంధిత కళాశాల లలో చెల్లించ వచ్చునని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులు, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళు విద్యార్థులు పరీక్ష ఫీజు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవా లన్నారు. దీనిని పరీక్షలు వ్రాసే విద్యార్థులు దృష్టిలో ఉంచు కొని పరీక్షలఫీజు చెల్లించాలన్నారు.

## కొత్రేపల్లిలో నీటి కష్టాలు....

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07 ) :**
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డ్ కొత్రేపల్లి లో మిషన్ భగిరత నీరు గత 4 రోజుల నుండి రాకపోవడం గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో దగ్గరలోని బావిలో నీటిని బిందెలతో తెచ్చుకుంటున్నారు. గత



నాలుగు రోజుల నుండి తమకు ఇదే పరిస్థితి వస్తుందని తెలుపు తున్నారు. తమ వార్డ్ ఆపరేటర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదని వాపోతున్నారు. సమ యానికి ఫిల్టర్ బెడ్ వద్ద వాల్స్ ఓపెన్ చేస్తే తమ గ్రామానికి నీరు వస్తుందని కానీ ఆపరేటర్ నిర్లక్షంగా వ్యవహరించడం తో తమ వార్డు కు నీరు అందడం లేదని తెలుపుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ స్పందించి తమ వార్డు కు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

## ◆ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భారత్



**షాబాద్, మేజర్ న్యూస్ (మే 07):**
చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అధ్యక్షతన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అబ్జర్వర్ ఇన్చార్జిగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి , సంతోష్ కుమార్,దార సింగ్ రంగా రెడ్డి జిల్లా అద్యక్షులు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ శ్రీ చల్ల నరసింహ రెడ్డి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ చేవెళ్ళ నియోజక వర్గం కో ఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డిపాల్గొని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ వారి సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలకు సీనియర్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు.మరియు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయో త్సవం కోసం కృషి చేయాలన్నారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పతకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని కోరారు.ఇందిరమ్మ కమిటీ లలో జరిగిన లోపాలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ప్రతి గ్రామాలలో నిర్వహించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, టీ పి సి సి వైస్ ప్రెసి డెంట్ జనార్ధన్ రెడ్డి ,బలవంత రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్, చేవెళ్ళ వైస్ ప్రెసిడెంట్ ఆగి రెడ్డి , చేవెళ్ళ పి ఎ సి ఎస్ చైర్మన్ డీవీఆర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి , కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండల పార్టీ అధ్యక్షులు మానయ్య , జనార్ధన్ రెడ్డి , వెంకటయ్య , చంద్రశేఖర్ , వీరేందర్ రెడ్డి , మైనారిటీ కన్వీనర్ అశ్వక్ , చేవెళ్ళ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ లు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ మరియు ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# యుద్ధ వాతావరణంలో అప్రమత్తత సాధన

◆ మల్లాపూర్‌లో మాక్ డ్రిల్ నిర్వహణ
◆ పోలీసు, ఫైర్, మెడికల్, హైడ్రా శాఖల సమన్వయంతో విన్యాసం



మాక్ డ్రిల్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం



అత్యవసర పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో చేస్తున్న డ్రిల్ లో ఫైర్ సిబ్బంది.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,07):**
భారత్ పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మాక్ డ్రిల్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ ప్రాంతంలో ఉన్న మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్లలో ఈ డ్రిల్‌ను నిర్వహించారు.సాయంత్రం 4 గంటలకు సైరన్ మోగించడంతో అపార్ట్మెంట్ నివాసితులంతా భయభ్రాంతులతో బయటికి పరుగులు తీశారు. వెంటనే రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే విన్యాసాన్ని ప్రదర్శించాయి. పోలీసు, అగ్నిమాపక, వైద్య, హైడ్రా విభాగాల అధికారులు సమన్వయంతో ఈ విన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించారు.మాక్ డ్రిల్‌ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పరిశీలించారు. "యుద్ధం వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు భయపడకుండా, సమయస్పూర్తితో స్పందించాలంటే ఇలా ముందస్తుగా సిద్ధంగా ఉండాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు.



ప్రజలను అప్రమత్తం చేస్తూ...

# భారత ప్రభుత్వ చర్యలు అభినందనీయం



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 7):**
ఉగ్రవాదులను తుద ముట్టించేందుకు భారత ప్రభుత్వ చర్యలు అభినందనీయమని కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్ అన్నారు. దేశ సమగ్రత, సుస్థిరతను దెబ్బ తీసేందుకు ఎలాంటి శక్తులు ప్రయత్నించినా దాన్ని ధీటుగా ఎదుర్కొంటామని సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ప్రతీ ఒక్కరూ సమైక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదులను తుద ముట్టించేందుకు జాతీ, కుల మతాలు, రాజకీయాలకతీతంగా అందరూ అండగా నిలబడాలన్నారు.

## మన్నెగూడ లో శాంతినికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ....



**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మే 07) :**
పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉండేలా విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శాంతి నికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డేవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి,శాంతి నికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ పి.పురుషోత్తం రావు, వైస్ చైర్మన్ జి.నాగేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కోశికె ఐలయ్య, మర్రి మహేందర్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, కాకుమాను సునీల్, సామ భీమ్ రెడ్డి,పన్నాల మధుసూదన్ రెడ్డి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తాం..

### - స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 07 )**
కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాం మోహన్ రెడ్డి,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లు అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎ ఐ సిసి ప్రధాన కార్యదర్శి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,పీసీసీ అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మీటింగ్ పెట్టడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు గ్రామ స్థాయి వరకు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ స్థాయి లో మీటింగ్ లు పెట్టాలని చెప్పారు.ఎవరైతే 2017 కంటే ముందు పార్టీ లో ఉన్నవారికి నూతన మండల అధ్యక్షులుగా, పార్టీ అధ్యక్షులుగా అవకాశం లో ఇవ్వాలని పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు అని అన్నారు.3 సంవత్సరాల కంటే ఎక్కువ పార్టీ పదవుల్లో ఉంటే వారిని పై పదవులను ప్రోత్సహిస్తూ వేరే వారికి అవకాశం ఉంటుందన్నారు. కేసీఆర్ గత 10 సంవత్సరాల నుంచి మన ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని, జిల్లాకు సాగునీరు ఇవ్వకుండా, జిల్లాను ముక్కలు చేసి అభివృధి కాకుండా చేశారని తెలిపారు.ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాకు సాగునీరు, తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ తెలిపారు.వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అభివృధి చేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు.వికారాబాద్ జిల్లా లో అంతర్భాగం అయినటువంటి కొడంగల్ లో మెడికల్ కాలేజీ స్థాపించడం ద్వారా మనకు అభివృధి జరుగుతుందని తెలిపారు.రాజీవ్ యువవికాసం ద్వారా నిరుపేద నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం 4 లక్షల రూపాయల వరకు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ మహరాజ్, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,ఏ ఐ సీసి సంతోష్,పీసీసీ పరిశీలకులు వినోద్ కుమార్, నరేందర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధారా సింగ్, గ్రంథాలయ ఛైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి, సత్యం నారాయణ, రత్నా రెడ్డి, మాజీ జడ్పిటిసి లు, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ విభాగల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్మన్ ఘాట్‌లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

## మహిళలతో అంగరంగ వైభవంగా అమ్మవారికి కుంకుమార్చన పూజ





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కర్మన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్లో బుధవారం ఉదయం వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి మహా అభిషేకం ,గణపతి హోమం, సుమారు ఆరువందల మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి జయంతి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృాఎష్ణ, ఎమ్మెల్సీ బుగ్గారవు దయానంద్ గుప్తా, అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దాతల సహకారంతో అమ్మ వారి జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్ పసునూరి శ్రీనివాస్ గుప్తా తెలిపారు.

అమ్మవారి జయంతి కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు జయంతి ఉత్సవంలో పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జయంతి ఉత్సవంలో చంపాపేట్, హస్తినాపురం, కర్మన్ ఘాట్, బడంగ్పేట్ తదితర ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గందె సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి వనపర్తి బద్రీనాథ్ గుప్తా, జిల్లా వాసవి అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్తా ,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు దుదిల్ల రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొండూరు రాధిక కోశాధికారి తేరేటిపల్లి విజయలక్ష్మి, జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్లు నీలా మధుసూదన్ గుప్తా ,పద్మ రాము గుప్తా ,చీకటి మల్ల కవిత, వీర బొమ్మ రజిత ,నీలాంటి ధనంజయ, మునగ కవిత మరియు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచి కంటెంట్ అందించినప్పుడే.. ఇన్ ఫ్లూయెన్సర్స్‌కు విజయం దక్కుతుంది

▶▶ హై బిజ్ టీవీ డిజిటల్ మీడియా.. ఇన్ ఫ్లూయెన్సర్ అవార్డ్స్ లో పేర్కొన్న ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఐఏఎస్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మంచి కంటెంట్ ను అందించినప్పుడే ఇన్ ఫ్లూయెన్సర్స్, డిజిటల్ క్రియేటర్స్ కు విజయం దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ ఐఏఎస్ సూచించారు. చాలా మంది రకరకాల కంటెంట్ ను స్రృఎష్టిస్తుంటారని.. కానీ బాధ్యతతో అది చేసినప్పుడే వీక్షకుల్లో నమ్మకం పెరుగుతుందని చెప్పారు. హై బిజ్ టీవీ డిజిటల్ మీడియా, ఇన్ ఫ్లూయెన్సర్ అవార్డ్స్ - 2025కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విజేతలకు బహుమతు లు అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని హెచ్ ఐసీసీ నోవాటెల్ లో ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఇందులో నీరబ్ కుమార్ ప్రసాద్ ప్రసంగం ఆకట్టుకుంది. ఆయన వేసిన పంచ్ డైలాగ్స్ కు అక్కడున్న వారంతా చప్పట్లతో హోరెత్తించారు.

నటులు శివారెడ్డి, శ్రీనాథ్ మాగంటి, గగన్ విహారి, జోగి నాయుడు, బిగ్ బాస్ ఫేం అశ్విని శ్రీతో పాటు భారతి సిమెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి, క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ పాండు రంగారావు (ఇండో నేపాల్ రుదక్ష ఆర్గనైజేషన్),ఎం. రాజ్ గోపాల్ (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ, తెలుగు నౌ), డాక్టర్ జె. సంధ్యారాణి (మేనేజింగ్ డైరెక్టర్ - హై బిజ్ టీవీ ఎల్.ఎల్.పి) తదితరులు హాజరయ్యారు.

డిజిటల్ మీడియా ,ఇన్ ఫ్లూయెన్సర్ అవార్డ్స్ లో భాగంగా 15 మంది డిజిటల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ కు హై బిజ్ టీవీ పురస్కారాలను ఇచ్చింది. అలాగే 50 మందికి పైగా సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్స్ ను సత్కరించింది. ఇలాంటి అవార్డులను ఇవ్వడం హైదరాబాద్ లో ఇదే తొలి సారి కావడం విశేషం.

డిఫరెంట్ కంటెంట్ ను క్రియేట్ చేస్తూ కోట్లాది మంది వ్యూయర్స్ ను..ఫాలోవర్లను సంపాదించుకున్న వారికి ఇవి దక్కాయి. తమ టాలెంట్ ను గుర్తించి హై బిజ్ టీవీ ఇలాంటి అవార్డులు ఇవ్వడం పట్ల విజేతలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రోగ్రామ్ లో భాగంగా శివారెడ్డి తన మిమిక్రీతో ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి వచ్చిన వారిని అలరించారు.

# ఘనంగా మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధనో త్సవం



కాప్రా, మేజర్ న్యూస్: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం బుధవారం హెచ్ బీ కాలనీలో ఘనంగా నిర్వహించారు.కాలనీ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పూలమాల వేసి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, శ్యామ్ సుందర్ రావు, సిద్దు చారి, నాగేశ్వర రావు, శంకర్, నాయకులు మునుగంటి రాంపద్రీప్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, వాసు చారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుకార్డు కథల సంకలనం ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'చిరుకథల చిద్విలాసం ,పోస్టుకార్డుల కథలు' పుస్తకావిష్కరణ నఫీజ్‌రెసిడెన్సీ ఏసిగార్డ్స్‌లో నిర్వహించారు. జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈపుస్తకాన్ని తెలంగాణ ప్రభుత్వ పూర్వసలహాదారు డా.కేవీ రమణాచారి ఆవిష్కరించారు. 'సాంస్కృతిక బ్రహ్మ' గుదిబండి వెంకటరెడ్డి సంపాదకత్వంలో ఈ పోస్టుకార్డు కథల సంకలనం రూపొందింది. 84కథలు ఉన్నాయి. ఒకరి ఇష్టాఇష్టాలు మరొకరు తెలుసుకుని వాటినీ తీర్చినపుడే కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని డా.కేవీపేర్కొన్నారు. అంతర్లీనంగా సందేశంతో కూడిన ఈ కథలు తెలుగు సాహిత్యంలో ఓ వినూత్నప్రయోగమని డా.కేవీ అభినందించారు. డా.ఓలేటి పార్వతీశం,లంకలక్ష్మీనారాయణ,పొత్తూరి సుబ్బారావు అతిథులుగా పాల్గొన్నారు. వడ్లకొండ వెంకటరావుకు ఈ పుస్తకాన్ని అంకితమిచ్చారు.

# ఎమ్మెల్యే సబితా రెడ్డి సహకారంతో సీఎం ఎల్‌ఓసి చెక్కు అందజేత

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 07): నాదర్గుల్ గ్రామంలోని తీంగ్లీకర్ షాలిని భర్త టి. మహేష్ భార్య అనారోగ్యంతో బాధపడుతు చికిత్సకు 2 లక్షల ఎల్ ఓ సి చెక్కును అందచేత. మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి సహకారం తో నాదర్గుల్ గ్రామంలోనీ తింగ్లీకర్ షాలిని భర్త టి. మహేష్ భార్య అనారోగ్యం కారణంగా నీమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం ఎల్ ఓ సి చెక్కు 2,00,000/-(రెండు లక్షల) రూపాయలు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బడంగ్ పెట్ మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య , రామోజీ నరేష్ చారి, దండు యాదయ్య, అంకంగారి శశిపాల్ గౌడ్ తదితరులు పలువురు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి బాలునాయక్ చేయూత




మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 07): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన నేనావత్ రవినాయక్ గత రెండేళ్ళ కిందట మృతిచెందగా ఆయన కుమార్తే సునిత వివాహం ఈనెల 8న రవినాయక్ భార్య నాన్కు, కుటుంబీకులు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచేందుకు ముందుకువచ్చిన చెట్లగుట్టతాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్ బుధవారం తాండవాసుల ద్వారా క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాబోవురోజుల్లో నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలో పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు మానవతాధృక్పధంతో చేయూతనందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చిన్నిసత్తులాల్, తాండవాసులు బుజ్జి, నేనావత్ సుగుణ, నేనావత్ రమేష్‌నాయక్, నేనావత్ సురేష్, పాండునాయక్, బద్రునాయక్, కిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్ పేట్ డిగ్రీ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

★ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 07):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో బి.ఎ (ఇంగ్లీష్ తెలుగు మీడియం) బీ.కాం (కంప్యూటర్స్ అప్లికేషన్స్ ) బీ.ఎస్సీ (లైఫ్ సైన్స్ ) బీ.ఎస్సీ (ఫిజికల్ సైన్స్ ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆన్లైన్లో దోస్త్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ 9866458512 దోస్త్ కోఆర్డినేటర్ వైస్ ప్రిన్సిపల్ 9440697746,9676709474 కాల్స్ చేయాలిని చెప్పారు,200 రూపాయల అడ్మిషన్ రుసుము ఉంటుందని వెల్లడించారు. సమగ్ర అభివృద్ధికి మార్గదర్శక బడంగ్ పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందుకు సాగుతుందని అన్నారు. కళాశాల దోస్త్ కోడ్ 12818 ఆన్లైన్లో దరఖాస్తులు కళాశాలలో అనుభవజ్ఞుడైన డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయులు బోధన కొనసాగిస్తున్నారని కావున తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన బడింపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా కార్యకర్తలకు న్యాయం చేస్తాం

▶▶ జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేయాలి

▶▶ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి ▶▶ పనులు మావీ పదవులు వారికా అంటూ కార్యకర్తల ఆగ్రహం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 7) ః కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా కార్యకర్తలందరికి న్యాయం చేసే బాధ్యత మా అందరిపై ఉందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి అన్నారు. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి, రాష్ట్ర డెయిరీ డవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ.... పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వివరించాలనే ఉద్దేశ్యంతో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అధిష్టానం ఇచ్చిన కార్యక్రమాలు నిర్వహించకుంటే ఎలా అని, అధిష్టానం అడిగితే ఏం సమాధానం చెప్పాలన్నారు. కార్యకర్తలంతా యూనిట్‌గా ఉండాలని, పార్టీలో కొత్తగా చేరిన వారు పాత నాయకులను కలుపుకుని పనిచేయాలని సూచించారు. కరుడు గట్టిన కాంగ్రెస్ నాయకులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్‌లు వచ్చేలా చూస్తామని తెలిపారు. దేవాలయంలాంటి పార్లమెంట్‌లో రాజ్యాంగాన్ని అవమానం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. గాంధీ, అంబేద్కర్ సేవలను ప్రజలకు తెలిపేందుకు అధిష్టానం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డా నాయకులకు ఇందిరమ్మ కమిటీలో పేర్లు లేకుంటే కొత్తగా లిస్ట్ తయారు చేయాలని సూచించారు. పదవులు అశించే కార్యకర్తలు లిస్ట్ తయారు చేసి జిల్లా అధ్యక్షులకు అందిస్తే ముఖ్యనాయకులతో చర్చించి మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులుగా నియమిస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పడుతున్న ఇబ్బందులు, అవమానాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా చూస్తామన్నారు. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈనెల 11న జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం ఉంటుందన్నారు. అనంతరం రాష్ట్ర డెయిరీ డవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను పార్టీ గుర్తిస్తుందని, కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదులను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఓటింగ్ శాతం పెంచాలంటే అందరిని కలుపుకుని పని చేయాలని సూచించారు. కార్యకర్తల బాధాలు, ఆవేధన తమకు అర్థమైందని, లోకల్‌బాడి ఎన్నికల్లో కార్యకర్తలకు తప్పక న్యాయం చేస్తామన్నారు. మహానీయులను గుర్తించుకునేందుకు అధిష్టానం జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్‌ను అధికారంలో తీసుకురావడానికి కార్యకర్తలు ఎంతో శ్రమించారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం చేస్తామన్నారు. చిన్నచిన్న విబేధాలు పక్కన పెట్టాలని సూచించారు. రాహుల్‌గాంధీ ఆలోచనతో కులగణన చేయడం జరుగుతుందన్నారు. 2017లో పార్టీ ఉన్నవారే పదవులకు అర్హులని అన్నారు. కార్యకర్తల సమస్యలను తెలుసుకోవడానికే రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో పార్టీ నేతలు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కార్యకర్తల సమస్యలను గుర్తించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నారని తెలిపారు. నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ మాట్లాడుతూ.... పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలు ప్రశ్నించకుంటే రాజకీయంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీలో బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలో నుంచి వచ్చిన వారిని చేర్చడంతో నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ కమిటీలను



పునరుద్దరించి పార్టీ కోసం కష్టపడ్డా నాయకులకు న్యాయం చేయాలన్నారు. పార్టీకి మోసం చేసిన నాయకులే రాజ్యం ఏలుతున్నారని అన్నారు.

పనులు మావీ పదవులు వారికా .....

కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడ్డా నాయకులకు అన్యాయం జరిగిందని సభలో కార్యకర్తలు అందోళన చేపట్టారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికే పదవులు ఇస్తున్నారని, గ్రామాల్లో ఏం ముఖం పెట్టుకుని తిరగాలని, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు ఎందుకు రావాలని సభకు వచ్చిన పెద్దలను కార్యకర్తలు ప్రశ్నించారు. పదవులు పార్టీ మారిన వారికి ఇస్తున్నారు.... పనులేమో మాతో చేయించుకుంటారా...అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్ల కోసం తాము ఎమ్మెల్యే వెంట వెళ్లాలా ఇంచార్జీ భీంభరత్ వెంట వెళ్లాలా తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎమ్మెల్యే పార్టీ మీటింగ్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరిగిందని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే బూతులు తిడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజమైన కాంగ్రెస్ నాయకులకు న్యాయం చేస్తామంటేనే జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొంటామని కార్యకర్తలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బ్రతికించుకోవాలంటే కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. వలసవాధులతో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఉన్న వారికే మళ్లి పదవులు ఇచ్చారని, గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఉందని, ఓట్లు అడగలేని పరిస్థితి ఉందన్నారు. శంకర్‌పల్లి, నవాబుపేట్ మండలాల్లో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు తీరని అన్యాయం జరిగిందని, పార్టీ అధిష్టానం గుర్తించి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, సర్దార్‌నగర్, చేవెళ్ల మార్కెట్‌కమిటీ చైర్మెన్లు సురేందర్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు గౌరీ సతీష్, బల్వంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు పడాల రాములు, పడాల ప్రభాకర్, జనార్దన్, భార్గవ్, ఆయా మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

★ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి కావలి రామ్‌చరణ్‌కు సన్మానం



మంచాల, మేజర్ న్యూస్ (మే 07) : కార్పోరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ అన్నారు. ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాలలో మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు కావలి శోభ రవీందర్ దంపతుల కుమారుడు రామ్ చరణ్ ఆరుట్ల మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాలలో 600 మార్కులకు గానూ 559 మార్కులు సాధించాడు. దీంతో బుధవారం తపస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా పూజారి రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థి రామ్ చరణ్ తండ్రి రవీందర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తమ పిల్లలను ఇద్దరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదవించడం జిల్లాల్లోనే ఆదర్శంగా నిలిచారన్నారు. మండలంలోనే 3వ ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి పాఠశాలలకు, తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రావుల శివ కుమార్, మాడ్గుల మండల బాధ్యులు పొలమోని నగేష్, జిల్లా నాయకులు రాము, హరీష్, నరేంద్ర వర్దన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన పల్లే జంగయ్య గౌడ్



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 07):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఈ క్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి, భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె సమక్షంలో పల్లె జంగయ్య గౌడ్ భారత రాష్ట్ర సమితి కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం ఆయన పార్టీ సిద్ధాంతాలకు నిబద్దతగా పనిచేస్తానని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్రపతి అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, శ్రీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహన్, విజయలక్ష్మి, లలిత జగన్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, నర్సిరెడ్డి, మదారి రమేష్, వీర రాఘవరెడ్డి, సిద్దాల భారత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధనలో పాల్గొన్న ప్రముఖులు





బాలాపూర్ మేజర్ న్యూస్(మే 07):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ చందన చెరువు సమీపంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతిష్టింపబడిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద 332వ ఆరాధన మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారని వీరబ్రహ్మేంద్రస్వామి కమిటీ చైర్మన్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణతొలి మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనా చారి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, స్వామి వారి దర్శనం తో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత నరేందర్ చారి, రాగి ఫణి,అశోక్ చారి, రాపల్లి కృష్ణమాచారి, ఫిరంగి స్వర్ణ చారి, ఈశ్వరోజు వేణు చారి, వల్లోజు బ్రహ్మచారి, దయానంద చారి, దంతోజు ప్రభాకరాచారి, చంద్రశేఖర్ చారి, శివకుమార్ చారి, భాస్కరాచారి, వివిధ పార్టీల కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల వేలం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 07): మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో గల శ్రీరంగనాయక స్వామి దేవాలయానికి సంబందించిన భూములను కౌలు చేసుకునేందుకు వేలంపాట వేయనున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది మే 15 నుండి 2027 మే 15 రెండు సంవత్సరాల వరకు మొగిలిగిద్ద గ్రామ పరిధిలో ఉన్న దేవస్థానానికి చెందిన వ్యవసాయ భుములు కౌలు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇందుకోసం 9 మే శుక్రవారం నాడు దేవాలయ ఆవరణలో భహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు రు.5 వేలు డిపాజిట్ చేసి భహిరంగ వేలంలో పాల్గొన్నాలని దేవాదాయ శాఖ తెలిపింది.